విశాలాంధ్ర
శ్రీ పొట్టిశ్రీరాములు
నెల్లూరు జిల్లా

హాస్టల్స్,ఆసుపత్రుల్లో సురక్షిత తాగునీరుకు చర్యలు : కలెక్టర్

విశాలాంధ్రబ్యూరో - నెల్లూరు: జిల్లాలోని అన్నీ సంక్షేమ హాస్టల్స్‌లో కమ్యూనిటీ ఆరోగ్య కేంద్రాల్లో, ఏరియా ఆసుపత్రుల్లో సురక్షిత త్రాగు నీటి సదుపాయం కల్పించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ యం.హరినారాయణన్, అధికారులను ఆదేశించారు .గురువారంకలెక్టరేట్ లోనితనచాంబర్లో జిల్లా కలెక్టర్ హరి నారాయణన్, సంక్షేమ శాఖల అధికారులు, వైద్య, పరిశ్రమలు, గనులు, వాణిజ్య, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు శాఖల అధికారులతో సమా వేశ మై జిల్లాలోని సంక్షేమ హాస్టల్స్‌లోని పిల్లలకు మరియు కమ్యూ నిటీ ఆరోగ్య కేంద్రాలకు, ఏరియా ఆసుపత్రులకు వచ్చే రోగులకు కార్పొరేట్ సెక్టార్ వారి సహకారంతో సురక్షితమైన త్రాగు నీటి సదుపాయం కల్పనకు తీసు కోవాల్సిన చర్యలపై సమీక్షించి పలుసూచనలు, ఆదేశాలిచ్చారు. ఈ సమావేశంలో పరిశ్ర మల శాఖ జీఎం సుధాకర్, మైన్స్ శాఖ డిడి శ్రీనివాస్, జీఎస్టి జాయింట్ కమీషనర్ ఏ. రవీంద్రనాథ్ రెడ్డి, పొల్యూషన్ కం ట్రోల్ బోర్డు ఈఈ రాజశేఖర్, డిసిహెచ్ఎస్. రమేష్ నాథ్,ఐటి డిఎ పిఓ మందా రాణి, జిల్లా బీసీ వెల్ఫేర్ అధికారి వెంకటయ్య, జిల్లా గిరిజనసం క్షేమ అధికారిపరిమళ,గురుకులపాఠశాలలడిసిఓహేమలత పాల్గొన్నారు.

ఏఐపీఈయూ మహాసభలకు ఎంపీకి ఆహ్వానం

విశాలాంధ్ర బ్యూరో - నెల్లూరు: వైసీపీ జిల్లా పార్టీ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని నెల్లూరులోని ఆయన నివా సంలో అఖిల భారత తపాలా ఉద్యోగుల సంఘాల నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సెప్టెంబర్ 3వ తేదీన నెల్లూరులోని ఎన్‌జీవో హెూంలో నిర్వహించనున్న గ్రూప్'సి' జీడీఎస్ ద్వైవార్షిక మహాసభలకు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డని ఆహ్వానించారు. ఈ సందర్భంగా జీడీఎస్ యూనియన్ డివిజనల్ కార్యదర్శి ఎన్ పెంచలయ్య మాట్లాడుతూపోస్టుమెన్ మరియు ఎంటీఎస్ డివిజనల్ వర్కింగ్ కమిటీ సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. ద్వైవార్షిక మహా సభల సందర్భంగా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోనున్నట్లు పేర్కొ న్నారు. ఎంపీని ఆహ్వానించిన వారిలో నెల్లూరు డివిజన్ ఏఐపీ ఈయూ గ్రూప్ సీ అధ్య క్షులు సీహె చ్.హరి,నెల్లూరుడివిజన్‌ఏఐపీ ఈయూపోస్టుమెన్ ఎంటీఎస్‌యూని యన్‌ప్రెసిడెంట్‌బిపెంచలయ్యతదితరులు పాల్గొన్నారు.

ఉపాధిహామీ పనులు పరిశీలించిన ఏపీఓ

విశాలాంధ్ర- వలేటివారిపాలెం: మండలంలోని చుండి గ్రామంలో జరిగే ఉపాధి హామీ పనులను గురువారం ఏపీఓ ఉమామహేష్ పరిశీలించారు. ఈ సందర్భంగా పనులు జరుగుతున్న తీరును గురించి కూలీలను అడిగితెలుసుకొని కూలీలకు తగుచూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పనులకు మీరు ఎన్ని గంటలకు వస్తున్నారు ఎంత వేతనం వస్తుంది అని వివరాలు కూలీలను అడిగి తెలుసుకున్నారు. ఎండ తీవ్రత ఎక్కువగా ఉంది కాబట్టి కూలీలు ఎండ తగలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఎండ తక్కువగా ఉన్న సమయంలోనే పనులు ముగించుకొని ఇంటికి వెళ్లాలని పేర్కొన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన కొలతల ప్రకారం పనులు చేసుకొని ప్రభుత్వం నిర్ణయించిన 272రూపాయలు కూలి పొందాలన్నారు. ఉపాధి హామీ పనులు నాణ్యతగా ఉండాలని అన్నారు పనులవిషయంలో రాజీ పడవద్దని చూచించారు. సెప్టెంబర్ ఒకటవ తేదీనుండి ఆధార్ పేమెంట్‌లు జరుగుతాయని పని చేసే ప్రతి ఒక్కరూ తమ బ్యాంక్ అకౌం ట్‌కి ఆధార్ నెంబర్‌ను లింకుచేయుంచుకోవాలని అన్నారు బ్యాంక్ అకౌంట్‌కి ఆధార్‌కు ఏమైనా సమస్యలు ఉంటే మీ పోస్ట్ ఆఫీసులో అకౌంట్ చేయించుకోవాలని అన్నారు. జాబ్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికీ పనులు కల్పించాలని ఫీల్డ్ అసిస్టెంట్ ఇరుపని వినయ్‌ని ఆదేశించారు. ఈ సందర్భంగా మస్టర్లను పరిశీలించి చదివి వినిపించారు ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ ఇరుపని వినయ్, సీనియర్ మేట్ ఇరుపని క్రిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

మాదక ద్రవ్యాలపై అవగాహన

విశాలాంధ్ర బ్యూరో - నెల్లూరు : ఎన్ఫోర్స్మెంట్ ఇన్స్పెక్టర్, నెల్లూరు-2, వి.వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో సౌత్ మోపుర్లోని గవర్నమెంట్ జూనియర్ కాలేజ్ఆఫ్ హైస్కూల్ సౌత్ మోపుర్, వెల్లంట విద్యార్థులకుఅవగాహనసదస్సు నిర్వహించారు. ఈ అవగాహన సదస్సులో వెంకటేశ్వర రావుమాట్లాడుతూ సమాజంలో మాదక ద్రవ్య వినియోగము వలన చాలా అనర్ధాలు జరుగుతు న్నాయని అవి కుటుంబాలకు, సమాజానికి తీవ్రమైన హానిచేయడమే కాక వాటి జోలికి వెళ్ళిన వాళ్ళని నేరస్థులుగా సమాజంలో నిలబెడుతుందని కావున విద్యార్థులు అప్రమత్తులయి ఉండి మా దక ద్రవ్యాల జోలికి వెళ్ల కూడదని హితవు పలికారు. ఈవిషయమై ప్రభు త్వం టోల్ ఫ్రీ నెం. 14500 ను ఏర్పాటు చేయటం జరిగిందని, వారికి తెలిసిన సమాచా రాన్నిటోల్‌ఫ్రీ నెం బరుకు తెలియచేస్తే వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలియచేసారు. విద్యార్థులు మాదక ద్రవ్యాల జోలికి వెళ్ళకుండా తల్లి తండ్రులు వారిపై పెట్టుకున్న ఆశయాలను నెరవేరుస్తూ చక్కగా చదువుకుని, మంచి ఉద్యోగాలు సాధించి అటు కన్నవారికి, చదువునేర్పిన విద్యాల యా లకు, సమాజానికి మంచి పేరు తీసుకువచ్చి వారి భవిష్యత్తును ఉన్నతనంగా చేసుకోవాలని విద్యా ర్థులకు సలహా ఇచ్చారుమాదక ద్రవ్యాలు, కలిగున్నా, సేవించినాకొనినా, అమ్మిన,రవాణా చేసినా వాటికి తీవ్రమైన శిక్షలు ఉంటాయని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో ఎన్ఫోర్స్మెంట సబ్ ఇన్స్పెక్టర్ శకుంతలదేవి ప్రిన్సిపాల్ కొండయ్య, రవీంద్ర ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు లెక్చరర్లు పాల్గొన్నారు.

వెండితో పవన్ కళ్యాణ్ చిత్రరూపం

విశాలాంధ్ర - నెల్లూరు సిటీ: జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ జన్మదినాన్ని పురస్కరించుకొని సుమారు 470 కేజీల వెండితో, పవన్ కళ్యాణ్ చిత్ర రూపాన్ని కళాకారులు తీర్చిదిద్దారు. నెల్లూరు నగర జనసేన పార్టీ అధ్యక్షుడు దుగ్గిశెట్టి సుజయ్ బాబు ఆధ్వర్యంలో ఈ కళాకృతిని కళాకారులచే తయారు చేయించారు. ఈ మేరకు గురువారం జనసేన పార్టీ నెల్లూరు జిల్లా అధ్యక్షులు చెన్నారెడ్డి మనక్రాంత్ రెడ్డి ఒక ప్రకటన విడుదల చేశారు. ఈసందర్భంగా మనక్రాంత్ రెడ్డి మాట్లాడుతూ వెండితో తీర్చిదిద్దిన తమ పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ చిత్ర రూపాన్ని, మేకింగ్ వీడియోను పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ విడుదల చేశారని తెలిపారు. ఈ కార్యక్ర మంలో జనసేన పార్టీ నేతలు కొట్టే వెంకటేశ్వర్లు, సుందర రామిరెడ్డి పాల్గొన్నారు.

జగనన్న శాశ్విత భూహక్కు భూరక్ష కార్యక్రమాన్ని

రైతులు సద్వినియోగం చేసుకోండి: తహసీల్దార్

విశాలాంధ్ర - వలేటివారిపాలెం: జగనన్న శాశ్విత భూహక్కు భూరక్ష కార్యక్రమాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ సుందరమ్మ అన్నారు. గురువారం మండలంలోని కొండ సముద్రం సచివాలయం ఆవరణలో సర్పంచ్ మన్నం వెంగమ్మ ఆధ్వర్యంలో జగనన్న శాశ్వత భూహక్కు భూరక్ష కార్యక్రమంలో భాగంగా భూములను సర్వే చేయుటకు రైతులతో గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ సుందరమ్మ మాట్లాడుతూ రైతులు ఏళ్ల తరబడి భూ సమస్యలతో క్షేత్రస్థాయిలో పడుతున్న ఇబ్బందులను గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం జగనన్న శాశ్వత భూహక్కు భూరక్ష కార్యక్రమాన్ని తీసుకొని వచ్చి భూముల రీ సర్వే ప్రారంభించిందని,ఈ రీ సర్వే వలన రైతులకు శాశ్వతముగా భూసమస్యలు పరిష్కారం అవుతాయని అన్నారు. అధికారులు గ్రా మంలో మీ పొలంను సర్వే చేసేటప్పుడు రైతులు దగ్గర ఉండి తమ పొలంను సర్వే చేయించుకోవాలని అన్నారు రైతులకు ఏమైనా సమస్యలు వచ్చిన తమను సంప్రదించాలని రైతులకు తెలి పారు. ఈ కార్యక్రమంలో రీసర్వే డిప్యూటీ తహసీల్దార్ విజయభాస్కర్, సర్పంచ్ మన్నం వెంగమ్మ ,నాయకులు మన్నం వెంకటరమేష్, నరసింహారావు, రైతులు, విఆర్‌ఓ, సర్వేయర్లు తదితరులు పాల్గొన్నారు

స్నేహహస్తం ఫౌండేషన్‌చే చల్లయానాది అంత్యక్రియలకు సహాయం

విశాలాంధ్ర - రాపూరు : మండల కేంద్రమైన రాపూరు పట్టణంలోని తూర్పు అగర్త కట్ట కాలానికి చెందిన చల్లా యానాదులకు టుంబాలకి చెందిన ఈగ సంజీ వయ్య తండ్రి వెంకటేశ్వర్లు అనే వ్యక్తి మరణించాడు. అతని అంత్యక్రియల నిమిత్తం స్నేహహస్తం ఫౌండేషన్ ఆధ్వర్యంలో పాలవల్లి హరనాథ్ వెయ్యి రూపాయలు ఆర్థిక సహాయాన్ని గురువారం అందించారు. గత కొన్ని సంవత్స రాలుగా తూర్పు అగర్త కట్టనందు గల చల్లా యానాదుల కుటుంబాలకు ఆపదసంభ వించినప్పుడు చేతనయినంత సహాయ సహకారాన్ని అందిస్తున్న పాలవల్లి హరనాథ్‌కి స్నేహ హస్తం తరపున ధన్యవాదాలు తెలిపారు.

యన్ సీసీ క్యాడేట్లకు రక్తగ్రూపు నిర్ధారణ పరీక్షలు

విశాలాంధ్ర - కావలి: స్థానిక 8వ వార్డు పురపాలక ఉన్నత పాఠశాలలో యన్ సీసీ క్యాడేట్లకు రక్తగ్రూప్ నిర్ధారణ పరీక్షలు గురువారం నిర్వహించారు. పాఠశాల యన్ సిసి కేర్ టేకర్ కెవి కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆంగ్లబాష ఉపాధ్యాయులు రాఘవరావు పాల్గొని, క్యాడేట్లకు రక్తంలోని గ్రూపులు, రక్తదానం గురించి అవగాహన కల్పించారు. రెడ్ క్రాస్ రక్తకేం ద్రంసిబ్బంది పద్మావతి, శేషమ్మ రక్తగ్రూపు నిర్ధారణ పరీక్షలు చేసి గుర్తింపుకార్డులను అందజేశారు.

టెండర్లు పిలవక ముందే పనులు : సోమిరెడ్డి

విశాలాంధ్ర - ముత్తుకూరు: నక్కల కాలువ మరమ్మత్తుల కోసం టెండర్లు పిలవక ముందే మంత్రి ఆదేశాలతో ఇరిగేషన్ అధికారులు పనులు చేపట్టడం ఏమిటని టిడిపి పోలిట్ బ్యూరోసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం టిడిపి జాతీయ కార్యదర్శి నారా లోకేష్ పాదయాత్ర నిర్వహించి 200 రోజులు ముగిసిన సందర్భంగా స్థానిక ఆంజనేయస్వామి ఆలయంలో పూజలు నిర్వహించి బీసీ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన పార్టీ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం పార్టీ కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. అలాగే పార్టీ పతాకాన్ని కూడా ఆవిష్కరించారు. అక్కడ నుంచి నేరుగా పొట్టింపాడు వద్ద ఉన్న నక్కల కాలువైన ఎల్లవ కాలువ పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో 790 కోట్ల రూపాయల ఇరిగేషన్ పనులు జరిగినట్టు అధికారులు లెక్కలు చూపుతున్నారన్నారు. అందులో ఇప్పటికే 200 కోట్ల రూపాయలు పైగా బిల్లులు కూడా చేయడం జరిగింది అన్నారు. మిగిలిన బిల్లు కూడా చేసేందుకు అధికారులు రంగం సిద్ధం చేశారు అన్నారు. ఇరిగేషన్ అధికారులు, జిల్లా కలెక్టర్ కాకాని కాళ్ళ కింద పడి ఉన్నారన్నారు. ఆగస్టు ఐదు నుండి ఏడు మిషన్లు కాలువలో పనిచేస్తున్నాయని, కాలువలో పేరుకుపోయిన గుర్రపు డెక్కను తొలగిస్తూ, కాలువ కట్ట పక్కన ఉన్న కంపచెట్లను తొలగి స్తూ కట్ట అంచున ఉన్న మట్టిని రాత్రి వేళల్లో వైసీపీ నాయకులు అమ్ముకుని సొమ్ము చేసుకుంటున్నారు అన్నారు. పనులు చేసిన వైసీపీ నాయకులు కోసం కోర్టులకు వెళ్లాల్సిన దుస్థితి నెలకొంది అన్నారు. ముఖ్యమంత్రి కళ్ళు తెరవాలని తమ మంత్రులు ఎమ్మెల్యేలు చేస్తున్న దోపిడిపై విచారణ జరిపి వారిని జైలుకు పం పాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి బొమ్మీ సురేంద్ర, మండల పార్టీ అధ్యక్ష కార్యదర్శులు పల్లం రెడ్డి రామ్మోహన్ రెడ్డి, మల్లికార్జున యాదవ్, నాయకులు అక్కయ్య గారి ఏడుకొండలు, ఎల్లం గారి రమణయ్య, ఎల్లయ్య, గొల్ల వీధి శీను, కొత్తపల్లి రమేష్ కుమార్, పార్లపల్లి శ్రీనివాసులు రెడ్డి, విజయేలు రెడ్డి, దీనయ్య, పల్లాల రవీంద్ర, పర్ల కొండ సీనయ్య, రామ్మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రాజగోపాల్ రెడ్డిని సన్మానించిన మాల్యాద్రిగౌడ్

విశాలాంధ్ర - కలిగిరి : మండల కేంద్రమైన కలిగిరిలోని ఆవుల రమణారెడ్డి కల్యాణ మండపంలో జరుగుతున్న వాలెంటీర్ల సమావేశానికి హాజరైనా ఉదయగిరి నియో జకవర్గం వైసీపీ ఇంచార్జ్ మేక పాటి రాజగోపాల్ రెడ్డిని, ఆయన తనయుడు అభినవ రెడ్డిని నియోజ కవర్గం జై గౌడా ఉద్యమం అధ్యక్షులు పంది మాల్యాద్రి గౌడ్ వారిని మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతొ సత్కరించి పుష్పగుచ్ఛం అంద జేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ పాలూరి మా ల్యాద్రి రెడ్డి, గౌడ్ మిత్రులు గంజాం పోలయ్య, ప్రసన్న, ఎస్.కె .జి లాని, గౌస్ పీర్, శేఖర్, పలువురు పాల్గున్నారు.

బొల్లినేని వెంకట రామారావుకు రాఖీ కట్టిన మహిళలు

విశాలాంధ్ర - కలిగిరి :మండల కేంద్రమైన కలిగిరిలోని బొల్లినేని క్యాంప్ కార్యాలయంలో మహాశక్తీ మహిళలు రాఖీ పౌర్ణమి వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకల్లో ఉదయగిరి నియో జకవర్గం టీడీపీ ఇంచార్జ్ బొల్లినేని రామారావుకి మహిళలు రాఖీ కట్టి స్వీట్ తినిపించి శుభాకాంక్షలు తెలియజేసారు ఈ సంద ర్భంగా మహిళలు మాట్లాడుతూదే శవ్యాప్తంగా ప్రజలంతా ఘనంగా జరుపుకునే రక్షాబంధన్ పండుగ సోదరభావానికి ప్రతీకగా నిలుస్తుం దని అన్నారు. జీవితాంతం తమకు అండగా ఉండాలని ఆడబిడ్డలు తమ అన్నాద మ్ములకు అనురాగంతో చేతికి రాఖీ కట్టడం గొప్ప సాం ప్రదాయమని అదే ఉద్దేశ్యంతో రామా రావు అన్నను అన్నగా భావిస్తూ ప్రతీ సంవత్సరం రాఖీ కట్టడం జరుగుతుందని తెలిపారు ఈ కార్యక్ర మాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడు తూఈరోజు ఎంతో ప్రేమ ఆప్యా యతతో వచ్చి నాకు రాఖీ కట్టినం దుకు ప్రతి మహిళకు ప్రత్యేక కృతజ్ఞ తలు తెలిపారు. మహిళా సాధికారతే ధ్యేయంగా తెలుగుదేశం పార్టీ పని చేస్తుందన్నారు. నారాచంద్రబాబునాయుడు మహిళల సంక్షేమం కొం కు అహర్నిశలు కష్టపడుతు న్నారని ఆయన పేర్కన్నారు.

రిజిస్ట్రేషన్ కార్యాలయం ఎదుట వెండర్లు ఆందోళన

విశాలాంధ్ర - ఉదయగిరి: స్థానిక రిజిస్ట్రేషన్ కార్యాలయం ఎదుట స్టాంప్ వెండర్లు గురువారం ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా స్టాంప్ వెండర్లు మాట్లాడుతూ రిజిస్ట్రేషన్లకు కొత్త సాఫ్ట్వేర్ విధానాన్ని తీసుకు రావడం వల్ల తాము ఉపాధి కోల్పోతామని ఆవేదన వ్యక్తం చేశారు. కార్డు ప్రైమ్ 2.0 పేరుతో రాష్ట్రవ్యాప్తంగా ఆన్లైన్ డాక్యుమెం టేషన్ చేయడం వల్ల వెండర్లు కంప్యూటర్ ఆపరేటర్లు రైటర్లు రోడ్డున పడతా రని తెలిపారు. ఈ విధానాన్ని తొలగించాలని డిమాండ్‌చేశారు.

గోనుపల్లి పాఠశాలలో డైయాస్ (వేదిక) నిర్మాణానికి భూమి పూజ

విశాలాంధ్ర - రాపూరు : రాపూరు మండలంలోని గోనుపల్లి పాఠశాలలో డైయాస్ నిర్మాణం కొరకు గురువారం పాఠశాల ప్రధానో పాధ్యాయులు ఆచార్య నాగేంద్ర కుమార్ అద్వార్యాన ముఖ్య అతిథిలుగా విచ్చేసిన రాపూరు మండల వ్యవసాయ సలహా మండలి చెర్మన్, ప్రముఖ పుణ్యక్షేత్ర మైన పెంచలకోన దెవస్థాన పాల కవర్గ మాజీ చెర్మన్ స్థానికులు నెల్లూరు రవీంద్రా రెడ్డి ,గోనుపల్లి మాజీ సర్పంచ్ నెల్లూరు శివకుమార్‌రెడ్డిలు భూమి పూజ నిర్వహించారు వీరితో పాటు ఉపాధ్యాయులు భాగ్య లక్ష్మీ, రావ మ్మ,10వ తరగతి విద్యా ర్థులు పూజాకార్య క్రమాలు నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆచార్య నాగేంద్రకుమార్ మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధి కార్యక్రమాల్లో నిరంతరంగా, నిరాటంకంగా నిర్వహిస్తున్నందున నెల్లూరు రవీం ద్రారెడ్డి చేతులమీదుగా మొద టిగా పూజాకార్యక్రమం నిర్వ హించి వారి చేతుల మీదుగా టెంకాయ కొట్టి ప్రారంభించారు. మంచి మనస్సుతో వేదిక నిర్మంచుట కుముందుకొచ్చిన మాముడూ రు పెంచాల స్వామికి కృతజ్ఞతలు తెలియజెసామన్నారు. ఈ కార్యక్ర మంలో గణిత ఉపాధ్యాయులు శేషగిరిరావు, శంకరమ్మఆయా ఆదిలక్ష్మి,శ్రీహరి మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

విభిన్నమైన వర్క్ హెూర్స్ ఎస్ క్యాబ్ జెడ్

విశాలాంధ్ర - నెల్లూరు సిటీ: స్మార్ట్ విభిన్నమైన వర్క్ హెూర్స్ ఎస్ క్యాబ్ జెడ్ అని, ఇసుజు మోటార్స్ ఇండియా డైరెక్టర్ కిష్ మోటో అన్నారు. ఈ మేరకు ప్రకటన విడుదల చేశారు. సివి క్రూ క్యాబ్ విభాగంలో 18 అత్యున్నత శ్రేణి ఫీచర్లు సహా 30 కంటే ఎక్కువ కొత్త ఫీచర్లు కలిగి ఉందని తెలిపారు. ఇసుజు మోటర్స్ ఇండియా తమ పూర్తి సరికొత్త డి మాక్స్ ఎస్ క్యాబ్ జెడ్ వేరియంట్‌ను విడుదల చేసిందని తెలిపారు. భద్రత విషయంలో డ్రైవర్, కో డ్రైవర్ కోసం ఎయిర్‌బ్యాగ్‌లు, వెనుక సీట్లలో ఈసోఫిక్స్ ఎంకరే జ్‌లు స్పీడ్ సెన్సింగ్ డోర్ లాక్‌లు సదుపాయాలు ఉన్నాయని తెలి పారు. అలాగే ఫ్రంట్, రియర్ క్రంపుల్ జోన్‌లు, క్రాస్ కార్ ఫ్రం ట్ బీమ్, డోర్ సైడ్ ఇంట్రూషన్ ప్రొటెక్షన్ ఉంటుం దని తెలిపారు. ఇసుజు వాహనాలు వాటి కఠినమైన నిర్మాణ నాణ్యతకు ప్రసిద్ధి చెందాయని తెలిపారు. కస్టమర్లకు ఆలోచనలకు అనుగుణంగా ఈ నూతన వాహనాన్ని రూపొందించినట్లు తెలిపారు.

కుక్కల దాడిలో చుక్కల దుప్పి మృతి

విశాలాంధ్ర - ఉదయగిరి: స్థానిక పట్టణంలోని షబ్బీర్ కాలనీ సమీపంలో కుక్క ల దాడిలో చుక్కల దుప్పి మృతి మృతి చెందిన సంఘటన గురువారం చోటుచ ేసుకుంది చుక్కలు దుప్పి పై కుక్కలు దాడి చేసే క్రమంలో స్థానికులు అడ్డుకొని కాపా డే ప్రయత్నం చేశారు. స్థానికుల సమాచారంతో అటవీశాఖ అధికారి తుమ్మల ఉమా మహే శ్వరరెడ్డి డిఆర్‌ఓ శ్రీనివాసులు తమ సిబ్బందితో ఘటన స్థలా నికి చేరుకున్నారు. అప్పటికే చుక్కలు దుప్పి మృతి చెందింది. పోస్టుమార్టం అనంతరం చుక్కలుదుప్పిని ఖననం చేస్తామన్నారు. సిబ్బంది బి.శ్రీనివాసులు,లక్ష్మిప్రసన్న,ప్రసాద్,భానుతేజ పాల్గొన్నారు.

శ్రీరామ దేవాలయనికి శంకుస్థాపన భూమిపూజ

● మేడికొండ శ్రీహరి నాయుడు, దొడ్డపనేని రాజా నాయుడు ఆధ్వర్యంలో నూతన దేవాలయనిర్మాణానికి శ్రీకారం

విశాలాంధ్ర - మనుబోలు: మనుబోలు మండలంలోని చెరుకు మూడి గ్రామంలో శ్రీ రామాలయం నిర్మాణానికి గ్రామస్తులు పూనుకున్నారు. ఆ గ్రామ వాస్తవ్యుడు తిరుపతిలో ఉంటున్న ప్రముఖ కాంట్రాక్టర్ మేడికొండ శ్రీహరి నాయుడు స్వగ్రామంలో దేవాలయం నిర్మించాలని ఆకాంక్షతో నూతన శ్రీరామ దేవాలయానికి శంకుస్థాపన భూమి పూజ చేశారు. చెరుకుమూడి గ్రామంలో గ్రామ దేవతలు తప్ప దేవాలయం లేకపోవడం అనాదిగా గ్రామస్తులకు వేదనగా ఉండేది. ఈ ప్రయత్నంలో ఆ గ్రామంలో పెద్దలు ప్రజలు అందరూ ఏకమయ్యారు. ఎలాగైనా శ్రీ రామాలయం నిర్మించుకోవాలని తలంపును ఆచరణలో పెట్టారు. 75 లక్షల రూపాయల ఖర్చుతో ఇక్కడ నూతన దేవాలయ నిర్మాణానికిగ్రామ పెద్దలు ప్రజలు ప్రతిపాదనలతో ఎట్టకేలకు బుధవారం "జైశ్రీరామ్" అంటూ భూమి పూజ చేసేశారు. నూతన రామ మందిరానికి దాతలు చెరుకు మూడి గ్రామంలో బుధవారం నూతన శ్రీరామ దేవాలయం నిర్మాణానికి పెద్ద సంఖ్యలో ప్రజలు మహిళలు విచ్చేశారు. ఆగమ శాస్త్రం ప్రకారం శాస్త్రస్థోకంగా రామ మందిరానికి భూమి పూజ శంకు స్థాపన కైకర్యాలు పూర్తి చేశారు. ఎలాంటి హడావుడి లేకుండా నిరాడబరంగా జరిగిన స్వామివారి మందిర నిర్మాణానికి భక్తిశ్రద్ధలతో నిష్టగా మహిళలు ప్రజలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మేడికొండ శ్రీహరి నాయుడు,దొడ్డపనేని రాజా నాయుడు మాజీ సర్పంచ్ మేడికొండ రామానాయుడు, దేశరెడ్డి రఘురామయ్య. దొడ్డపనేని రామానాయుడు ,దొడ్డపనేని శంకర నాయుడు, బొల్లినేని రంగప్ప నాయుడు బలిగర్ల వెంకయ్య,దేగ కిష్టయ్య దేగ వెంకయ్య అల్లూరి కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

యువగళం నారాలోకేష్ పాద యాత్ర 200 రోజులు సందర్భంగా రాపూరులో ర్యాలీ

విశాలాంధ్ర - రాపూరు : జాతీయ తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారాలోకెష్‌బాబు చెస్తున యువగళం పాద యాత్ర 200 రోజులు పూర్తి అయిన సందర్భంగా సంఘీభావం తెలుపుతూ రాపూరులో గురువారం ఉదయం 10.00 గంటలకు రాపూరు పంచాయితీ నందు భారత్ పెట్రోల్ బంక్ నుండి ఆర్టీసీ బస్టాండ్, పాత బస్టాండ్, సిద్దాలయ్య దేవాలయము, రాపూరమ్మ దేవాలయం వరకు వెంకటగిరి నియోజకవర్గ టిడిపి మాజీ శాసనసభ్యులు ఇంచార్జీ వర్యులు కురుగొండ్ల రామకృష్ణ ఆధ్వర్యంలో రాష్ట్ర కార్యదర్శి గంగోడు నాగేశ్వరరావు, నియోజకవర్గ పరిశీలకులు జన్ని రమణయ్యలు ముఖ్య అతిథిలుగా పాల్గొని జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌బాబు చేస్తున్నటువంటి యువగళం పాదయాత్ర 200 రోజులు పూర్తి అయిన సందర్భంగా సంఘీభావం తెలుపుతూ అత్యంత వైభవంగా ఘనంగా ఉత్సాహంగా మెళ తాళాల మధ్య ర్యాలీకార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్ర మంలో రాపూరు మండల టిడిపి అధ్యక్షులు దందొలు వేంకటే శ్వరరెడ్డి, తిరుపతి పార్లమెంట్ ప్రతినిధి నువ్వుల శివరామ కృష్ణా, తిరు పతి పార్లమెంట్ జిల్లా మైనా రటీ ఉపాధ్యాక్షులు,రాపూరు పట్టణం అధ్యక్షులు షేక్.ముక్తార్, రాష్ట్ర ఎస్ సి సెల్ కార్యని ర్వాహ కార్యదర్శి పచ్చిగళ్ళ రత్నం, రాపూరు మండల మహిళా అధ్య క్షురాలు రవణమ్మ, పట్టణ ఉపాధ్యాక్షులు డాక్టర్ వేణుగోపాల్, మం డల వైస్ ప్రెసిడెంట్ ఖాజా మొహిద్దిన్, మండలంలోని తెలుగు దేశం పార్టీ నియోజకవర్గ,క్లస్టర్,యూనిట్,బూత్‌కన్వీనర్లు,ఏజెంట్లు,మండల,అనుబంధ కమిటీల, గ్రామకమిటీలనాయకులు, అన్ని గ్రామాల ముఖ్యనాయకులు,కార్యకర్తలు, నందమూరి వంశాభిమానులు, పార్టీ కుటుంబసభ్యులందరూఅధికసంఖ్యలోపాల్గొనిసంబరాలుచేసుకున్నారు.

ఓటర్ల ప్రక్రియ వేగవంతం చేయాలి: సువర్ణమ్మ

విశాలాంధ్ర - ఉదయగిరి: స్థానిక నియోజకవర్గంలో ఓటర్ల ప్రక్రియను వేగవంతం చేయాలని నియోజకవర్గ ఎన్నికల అధికారిని సువర్ణమ్మ సిబ్బందికి సూచించారు గురువారం స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఓటర్ల ప్రక్రియ వేగవంతం చేయాలని కోరారు. బూత్ లెవెల్ అధికారులు, డేటా ఎంట్రీ ఆపరేటర్లు, సూపర్వైజర్లకు పలు సూచనలు సలహాలు ఇచ్చారు. ఎన్నికల నియమావ ళిని అందరు తప్పక పాటించాలని లేకపోతే వేటు తప్ప దంటూ హెచ్చరించారు. మండలంలో 50 మంది ఓటర్లు చనిపోయినగా గుర్తించారని అవి వాస్తవమా కాదా అంటూ బిఎల్‌ఓ లను ప్రశ్నించారు. అనంతరం ఎన్నికల నియమాలకు సంబంధించిన పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆమె వెంట తహసిల్దార్ వి. జగదీష్ బాబు పాల్గొన్నారు

పెంచలకోనలో వైభవంగా లక్ష తులసీ దళార్చన

విశాలాంధ్ర- రాపూరు : రాపూరు మండలంలోని ప్రముఖ పుణ్య క్షేత్రమైన పెంచలకోనలో వెలసి యున్న శ్రీపెనుశిల లక్ష్మీనరసిం హ స్వామి దేవస్థానంలో గురు వారం శ్రావణపౌర్ణమి సందర్భం గా స్వా మివార్లకు లక్ష తులసీదళార్చన మరియు కుంకుమా ర్చన వేదపం డితుల మంత్రోచ్ఛ రాణి మధ్య అత్యంత వైభవంగా నిర్వ హించారు. ఆలయపాల కవర్గ చెర్మన్ చెన్ను తిరుపాల్‌రెడ్డి, ఆలయ అసిస్టెంట్ కమీషనర్ మరియు కార్యనిర్వహణా ధికారి కోవూరు జనార్ధన్ రెడ్డి పర్వేక్షణలో వచ్చిన భక్తులకు ఎటు వంటి ఇబ్బందులు కలుగ కుండా సిబ్బందితో అన్ని వసు తులను కల్పించడం జరిగింది ప్రదాన అర్చకులు పెంచల పెంచలస్వామి శ్రావణ పౌర్ణమి విశిష్టతను, అత్యంత వైభవోపెతమైన లక్షతులసీ దేశం అర్చన కుందా మా అర్చన గురించి భక్తులకు వివరించారు. భక్తులు నెత్రానందగా స్వామి వార్ల వైభవాని దర్శించు కోన్నారు

ఉదయగిరిలో రాఖీ పండుగ వేడుకలు

విశాలాంధ్ర - ఉదయగిరి రూరల్ : బ్రహ్మకుమారీస్ ఆధ్వర్యంలో రాఖీ పండుగ వేడుకలు ఉదయగిరి పట్టణంలో గురువారం ఘనంగా జరిగాయి. పట్టణంలోని పలు ప్రభుత్వ కార్యాలయాల్లో విధులు నిర్వహిస్తున్న అధికారులకు ,సిబ్బందికి రాఖీలు కట్టి దీవిం చారు. పోలీస్ స్టేషన్లో ఎస్సై కే. ఇంద్రసేనారెడ్డి తాసిల్దార్ కార్యాల యంలో సిబ్బందికి, ఎస్‌టిఓ ఆఫీస్‌లోని సిబ్బందికి సోదరా భావంతో రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారికి స్వీట్లు పంపిణీ చేశారు. బ్రహ్మకుమారిస్ భగవంతుని సందేశం తో కూడిన బ్రోచర్లు, ప్యాకెట్ క్యాలెండర్స్ అందజేశారు.

యువగలం పాదయాత్రకు మద్దతుగా ర్యాలీ

విశాలాంధ్ర - ఉలవపాడు : మండల కేంద్రమైన ఉలవపాడు లో మాజీ శాసనసభ్యులు దీవి శివరాం ఆధ్వర్యంలో పాదయాత్ర కార్యక్రమం నిర్వహించారు తెలుగుదేశం పార్టీ నాయకుడు నారా లోకేష్ యువగలంపాదయాత్ర జరుగుతూ 200 రోజులు ముగిసిన సందర్భంగా మండల పార్టీ శ్రేణులతో పాదయాత్ర నిర్వహించారు ఈ కార్యక్రమాన్ని ఎంపీడీవో కార్యాలయం వద్ద ఉన్న సాయిబాబా మందిరం నుండి ప్రారంభించి మండల కేంద్రంలో కొనసాగించారు ఈ కార్యక్రమంలో పరుగులు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొని మద్దతు తెలిపారు

సెప్టెంబర్ 2న ఘనంగా వై.ఎస్.ఆర్.వర్ధంతి

----- వాడవాడలా జరపాలని ఎమ్మెల్యే పిలుపు -----

విశాలాంధ్ర - కందుకూరురూరల్ : సెప్టెంబర్ రెండవ తారీకున జరగనున్న వైయస్సార్ వర్ధంతిని ఘనంగా నిర్వహించాలని ఎమ్మెల్యే మానుగుంట మహీధర్ రెడ్డి కోరారు. గురువారం తన కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, కందుకూరులోని తహసిల్దార్ కార్యాలయం సమీపంలో ఉన్న వైయస్సార్ విగ్రహం వద్ద సెప్టెంబర్ రెండవ తారీకున ఉదయం 8:30 గంటలకు వర్ధంతి కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు కందుకూరు నియోజకవర్గం లోని అన్ని గ్రామాల నాయకులు, వైయస్సార్ అభిమానులు వారి సమీపంలో ఉన్న డాక్టర్ రాజశేఖర్ రెడ్డి విగ్రహాన్ని సందర్శించి, ఘనంగా నివాళులర్పించాలని ఆయన సూచించారు. వైఎస్సార్ అంటే ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధికి ఒక ల్యాండ్ మార్క్‌గా మహీధర్ రెడ్డి అభివర్ణించారు. వైయస్సార్ పథకాలను, వారి యొక్క సంక్షేమ పాలనను మరొకసారి అందరూ నెమర వేసుకుంటూ, సెప్టెంబర్ రెండవ తేదీన వారికి ఘనంగా నివాళులర్పించడం మన కనీస బాధ్యత అని ఆయన వివరించారు. డాక్టర్ వైయస్సార్ అందించిన సంక్షేమ ఫలాలు ఈ రాష్ట్రంలో పొందనటువంటి వారు లేరు అంటే అతిశయోక్తి కాదని ఎమ్మెల్యే మహిధర్ రెడ్డి చెప్పారు. వైద్యరంగంలోవిప్లవాత్మకమైన మార్పులకు ఆయన ఆద్యుడన్నారు. 104 - 108 సర్వీసులు ప్రజలకు ఇతోధికంగా నేటికీ సేవలు అందిస్తు న్నాయని ,ఆ సర్వీసుల యొక్క సేవలు మారుమూలలో ఉన్నటువంటి గర్భిణీలకు సైతం అందడం ఆనందదాయకమన్నారు. ఎస్సీ, ఎస్టీ ,బీసీ, మైనారిటీలకు డాక్టర్ వైయస్సార్ గృహ నిర్మాణాల ద్వారా వారి హృదయాల్లో చెరగని ముద్రవేశారని చెప్పారు. ఫీజు రీయింబర్స్మెంట్ ద్వారా అనేకమంది విద్యార్థుల జీవితాల్లో డాక్టర్ వైయస్సార్ వెలుగులు నింపారన్నారు. రైతులకు శాశ్వత రుణమాఫీ చేసి, దేశంలోనే ఒక అద్వితీయమైనటువంటి పాలనా దక్షుడుగా డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి కీర్తించబడ్డారని మహిధర్ రెడ్డి వివరించారు.

విసిరిన మాటల రాళ్ళను పునాదిగా వేసుకొని పాదయాత్ర

- కావ్య కృష్ణారెడ్డి ఛారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, టిడిపి నాయకులు కృష్ణారెడ్డి

విశాలాంధ్ర - కావలి: విసిరిన మాటల రాళ్లన్నింటినీ పునాది బాటగా వేసుకొని రాష్ట్ర ప్రజల భవిష్యత్తు కోసం అడుగులో అడుగు వేస్తూ తెలుగు దేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ 200 రోజులు దిగ్విజయంగా పాదయాత్ర పూర్తి చేసుకున్నారని కావ్య కృష్ణారెడ్డి ఛారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, టిడిపి నాయకులు దగుమాటి కృష్ణారెడ్డి పేర్కొన్నారు. గురువారం ఆయన యువగళం రథసారథి నారా లోకేష్, యువగళం టీమ్ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 77 శాసనసభ నియోజకవర్గాల్లో 2,700 కిలోమీటర్లకు పైగా యువగళం పాదయాత్ర లోకేష్ చేశారన్నారు. 185 మండలాలు, మున్సిపాలిటీలు, 1675 గ్రామాల్లో 132 ముఖాముఖి సమావేశాలు, 64 బహిరంగ సభలు, 10 ప్రత్యేక కార్యక్రమాలు, 8 రచ్చబండల ద్వారా ఒక కోటికి పైగా ప్రజలకు చేరువై, వివిధ వర్గా ల ప్రజల సమస్యలను సమగ్రంగా అవగాహన చేసుకుని, పలు సమస్యలకు పరిష్కారాలు సూచించి, వాటి అమలుకు హామీ ఇచ్చి ప్రజలకు భరోసా కల్పించి ప్రీతిపాత్రులయ్యారని తెలిపారు. ప్రజల స్థితిగతులను, వారి మనోభావాలను, ఆందోళనలను పూర్తిగా అర్థం చేసుకుని వాటి పట్ల తగు విధంగా స్పందించి, పరిష్కరించగలిగే నాయకునిగా నమ్మకాన్ని కలిగించి, అటువంటి నాయకత్వ లక్షణాలను ఈ 200 రోజుల ప్రయత్నంలో లోకేష్ పూర్తిగా ప్రదర్శించి ప్రజల మనస్సులో తన స్థానాన్ని సుస్థిరం చేసుకున్నారన్నారు. పాదయాత్రకు ప్రజలు దీవెనలు అందించాలని ఆయన కోరారు.

లక్ష్య సాధన దిశగా విద్యార్థులు ప్రణాళిక సిద్ధం చేసుకోవాలి

- పిబిఆర్ విట్స్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ దత్తాత్రేయ శర్మ

విశాలాంధ్ర - కావలి: విద్యార్థులు కేవలం ఇంజనీరింగ్ విద్యను ఎంచుకోవడం ద్వారా ఉన్నతిని సాధించలేరని, శ్రద్ధాసక్తులతో మొదటి సంవత్సరం నుండి లక్ష్య సాధన దిశగా తమ ప్రణాళికను సిద్ధం చేసుకుని ముందుకు సాగినప్పుడే గొప్పస్థాయికి చేరుకోగలరని స్థానిక పిబి ఆర్ విట్స్ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ దత్తాత్రేయ శర్మ పేర్కొన్నారు. కళాశాల లో నూతనంగా చేరిన ఇంజనీరింగ్ మొదటి సంవత్సరం విద్యార్థులకు గురువారం ఓరియెన్ టేషన్ కార్యక్రమం కళాశాల కాన్ఫ రెన్స్ హాల్ నందు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ దత్తాత్రేయి శర్మ మాట్లాడుతూ జేఎన్ టియు అనంతపురం అనుబంధంగా పనిచేస్తున్న మన కళాశాలకు గత సంవత్సరం అటానమస్ హోదా లభించడం ఎంతో గర్వించదగ్గ విషయమన్నారు. ఇది మన కళాశాల విద్యార్థుల పట్ల, భవిష్యత్తో పట్ల చూపిస్తున్న నిబద్ధతకు నిదర్శమని తెలిపారు. సాంకేతిక రంగంలో ముందుక దూసుకుపోతున్న మన దేశానికి ఇంజనీర్ల అవసరం ఎంతో ఉందని తెలిపారు. నానాటికి వృద్ధి చెందుతున్న సాంకేతికతకు అనుగుణంగా మన కళాశాల క్రొత్త బ్రాంచీలను అందిస్తుందని అన్నారు. ఇంజనీరింగ్ విద్యతో పాటు సాఫ్ట్ స్కిల్స్ నందు అవగాహన పొంద డం అవసరమని, అందుకే కళాశాల యాజమాన్యం సాఫ్ట్ స్కిల్స్ కు ప్రత్యేక తరగతులు నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రతి విద్యార్థిని కూడా బహుళ జాతి కంపెనీల అవసరాలకు అనుగుణంగా తీర్చిది ద్దుతూ వారి భవిష్యత్తుకు బంగారు బాట వేస్తుందని తెలిపారు. మన కళాశాల నుండి ఇప్పటికే కొన్ని వేల మంది విద్యార్థులు అత్యధిక ప్యాకేజీలతో, ఎంతో ఉన్నతమైన కంపెనీలలో పని చేస్తూ మన కళాశాల గర్వించదగ్గ ఉన్నత పదవులను అధిరోహించారని, క్రొత్తగా చేరిన విద్యార్థులు కూడా తమ ప్రతిభను కనబరిచి తమ భవిష్యత్తు కు గట్టి పునాది వేసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా కళాశాల చైర్మన్ దొడ్ల విద్యాధర్ కుమార్ రెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ సురేష్ బాబు, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్వి.వి.సునీల్ కుమార్, శ్రీనాద్ రెడ్డి, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటాలు

- పట్టణ కార్యదర్శి పసుపులేటి పెంచలయ్య



విశాలాంధ్ర - కావలి: కేంద్ర, రాష్ట్ర ప్రజా, కార్మిక, వ్యతిరేక విధానాలపై సిపిఎం పార్టీ పోరాటం కొనసా గిస్తుందని సిపిఎం నాయకులు పేర్కొన్నారు. సిపిఎం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు గురువారం స్థానిక 17వ వార్డు బుడంగుంట గ్రీన్ సిటీ కాలనీలో సమరభేరి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ కార్యదర్శి పసుపులేటి పెంచలయ్య మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా కార్మిక విధానాలపై సిపిఎం పార్టీ ఈనెల 30వ తేదీ నుండి వచ్చే నెల నాలుగవ తేదీ వరకు సమరభేరి కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు తెలిపారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం తొమ్మిది సంవత్సరాల పాలన లో ప్రజలకు వరగ పెట్టినది ఏమీ లేదని, అన్ని రకాల నిత్యవసర ధరలు విపరీతంగా పెంచి ప్రజలపై మోయలేని భారాలు మోపిందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ప్రజా, కార్మిక వ్యతిరేక విధా నాలపై ప్రజా పోరాటాలు నిర్వహిస్తామని, పోరాటాల ద్వారానే ఈ రెండు ప్రభుత్వాలకు తగిన గుణపాఠం చెప్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కమిటీ సభ్యులు వై కృష్ణమోహన్, భోగిశెట్టి కిష్టయ్య, వి.బాబురావు, పూల సుబ్రహ్మణ్యం, మేడ వెంకటేశ్వర్లు, తలపల రత్నం, కార్యకర్తలు పాల్గొన్నారు.

బిఎల్వోల సమావేశం

విశాలాంధ్ర - మనుబోలు: మనుబోలు తాహసిల్దార్ కార్యాల యం లో గురువారం బిఎల్ఓల సమావేశం నిర్వహించారు. ఈ సంద ర్భంగా డిటి శ్రీకాంత్ రెడ్డి బిఎల్వోలకు పలు సూచనలు సలహాలు చేశారు. జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఓటర్ల జాబితాలో సవరణలు చేయాలని సూచించారు .ఓటర్ల జాబితాను ప్రత్యేక శ్రద్ధతో ఎలాంటి అవకతవకలు లేకుండా సిద్ధం చేసేందుకు వీఎల్ ఏలు కృషిచేయాలని కోరారు. ఈకార్యక్రమంలో వీఆర్వో నాగా ర్జునరెడ్డి, మండల వ్యాప్తంగా బిఎల్వోలు తదితరులు పాల్గొన్నారు.

ఓగూరులో రోడ్డు భద్రతపై అవగాహన



విశాలాంధ్ర - కందుకూరు రూరల్ : మండలంలోని ఓగూరు గ్రామంలో ఉన్న డాక్టర్ వైయస్సార్ హార్టికల్చర్ విశ్వ విద్యాలయంలో విద్యార్థినీ విద్యార్థులకు రోడ్డు భద్రతపై మోటార్ వాహనాల తనిఖీ అధికారి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులలో రోడ్డు భద్రతపై అవగాహన తప్పనిసరిగా ఉండాలని నెల్లూరు ఉపరవాణా కమిషనరు బి చందర్ సూచనల మేరకు అవగాహన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని ఆయన తెలిపారు. విద్యార్థి దశనుండే ట్రాఫిక్ నియమ నిబంధనల గురించి అందరికి అవగాహన ఉండాలన్నారు.అనంతరం ద్విచక్ర వాహనము కలిగి ఉన్న ఇద్దరు విద్యార్థులను ప్రోత్సా హిస్తూ కందుకూరు రవాణా శాఖ హెల్మట్ లను అందజేశారు. ఈ కార్యక్రమంలో కందుకూరు కళాశాల ఏ ఓ ముంతాజ్ బేగం, కళాశాల సిబ్బంది, రవాణా శాఖ సిబంది తదితరులు పాల్గొన్నారు.

ప్రతి కార్యకర్త ఒక సైనికుడిలా మారి పార్టీని అధికారంలోకి తీసుకురావాలి

- బాబు షూరిటీ - భవిష్యత్తు గ్యారంటీ కరపత్రాలు ఆవిష్కరించిన మాలేపాటి



విశాలాంధ్ర - కావలి: ఎన్నికల సమయం వచ్చేస్తున్న తరుణంలో ప్రతి కార్యకర్త ఒక సైనికుడిలా మారి తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తీసుకొని రావాలని, వైకాపాను ఈ రాష్ట్రం నుంచి సాగనంపాలని కావలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాలేపాటి సుబ్బానా యుడు పిలుపునిచ్చారు. సుబ్బానాయుడు ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయం వద్ద గురువారం రాష్ట్ర పార్టీ ప్రతిష్టాత్మకంగా సెప్టెంబర్ 1 నుండి నిర్వ హించనున్న బాబు షూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సుబ్బానాయుడు మాట్లాడుతూ సంక్షేమం, అభివృద్ధి పేరుతో రాష్ట్ర ప్రజలను దృష్టిలో ఉంచుకొని మినీ మహానాడులో టిడిపి జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు ప్రకటించిన బాబు షూరిటీ - భవిష్యత్తు గ్యారంటీ పథకం ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లాలని పార్టీ కుటుంబ సభ్యులం దరినీ కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పార్టీ పరిశీలకులు బొమ్మి సురేంద్ర, నియోజకవర్గంలోని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ స్థాయి నాయకులు, క్లస్టర్ ఇన్చార్జులు, యూనిట్ ఇన్చార్జిలు, బూత్ కన్వీనర్లు, అనుబంధ సంఘ కమిటీ సభ్యులు, ఐటిడిపి సభ్యులు, రాబిన్ శర్మ కమిటీ సభ్యులు,పార్టీముఖ్య నాయకులు, కార్యకర్తలు, నందమూరి వంశాభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

లైన్ మాన్‌పై దాడి - కేసు నమోదు

విశాలాంధ్ర- జలదంకి: అన్నవరం సబ్ స్టేషన్ లో పనిచేస్తున్న లైన్మెన్ పై దాడి చేసిన సంఘటన బుధవారం చోటు చేసుకుంది. కలగయ్య లైన్మెన్ గా విధులు నిర్వహిస్తున్నారు. బుధవారం కురిసిన గాలివానకు అన్నవరం ఫీడర్ పరిధిలో విద్యుత్ అంతరాయం ఏర్పడింది. ఈ క్రమంలో విద్యుత్ విషయమై బుర్రి సుధాకర్ లైన్మెన్ కలగయ్యకు ఫోన్ చేశారు. ఎక్కడ వైరు తెగి అంతరాయం ఏర్పడిందని పరిశీలిస్తున్నామని కలగయ్య చెప్పారు. సమస్య పరిష్కరించి విద్యుత్తు సరఫరా పునరుద్ధరించిన తరువాత లైన్మెన్ పై సుధాకర్ దాడి చేశారు. ఈ మేరకు జలదంకి పోలీస్ స్టేషన్లో లైన్ మాన్ ఫిర్యాదు చేయగా, జలదంకి ఎస్ఐ పి ఆదిలక్ష్మి కేసు నమోదు చేశారు.

అభివృద్ధి లక్ష్యాల సాధనకు సమన్వయంతో పనిచేయాలి: కలెక్టర్




విశాలాంధ్ర - బ్యూరో నెల్లూరు: సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధనకు అన్నీ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం వుందని జిల్లా కలెక్టర్ యం. హరి నారాయణన్ పేర్కొ న్నారు .గురు వారం కలెక్టరేట్లోని తన ఛాంబర్లో జిల్లా కలెక్టర్ హరినారాయణన్, మెడికల్ అండ్ హెల్త్ , మహిళా శిశు సంక్షేమ శాఖ,విద్యాశాఖ, జిల్లా గ్రామీణాభివృద్ధిశాఖ, ప్రణాళికశాఖ అధికా రులతో సమావే శమై సుస్థిర అభివృద్ధి లక్ష్యాలలో భాగంగా మహిళల ఆరోగ్యం, పిల్లల సంక్షేమం, విద్య, అంగన్వాడీ కేం ద్రాల ద్వారా పౌష్టికాహారం సరఫరా, గ్రాస్ ఎన్రోల్మెంట్ రేషియో 100 శా తం అమ లు తదితర అంశాలపై చేపట్టాలసిన చర్యలపై సమీక్షించి పలు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, సుస్థిర అభివృద్ధి లక్ష్యాలలో భాగం గా ప్రాధాన్యత ఇండికేటర్స్ లక్ష్య సాధనపై రాష్ట్ర ముఖ్యమంత్రి గారు ప్రత్యేక దృష్టి సారించడంతో పాటు రాష్ట్ర ప్రభు త్వ ప్రధాన కార్యదర్శి రెండు వారాలకు కొక సారి ఈ అంశాలపై సమీక్షించడం జరుగుంతుందన్నారు. సుస్థిర అభి.వృద్ధి లక్ష్యాలలో భాగంగా 10-19 వయస్సు గల పిల్లలకు, 15-49 వయస్సు గల గర్భిణులకు ప్రతి నెల వైద్య పరీక్షలు నిర్వహించి, రక్తహీనత వున్న వారికి ఐరన్ మాత్రలు, అదనపు పౌష్టిక ఆహారం తప్పనిసరి అందేలా చర్యలు తీసుకోవాల్సి వుంటుందని, అలాగే బరువు తక్కువ, ఎత్తు తక్కువ వున్న 5 సంవత్సరాల లోపు పిల్లలను గుర్తించి వారికి అంగన్ వాడీ కేంద్రాల ద్వారా పౌష్టికా హారం అందేలా చర్యలు చేపట్టాల్సి వుంటుందన్నారు. విద్యాశాఖకి సంబంధించి గ్రాస్ ఎన్రోల్మెంట్ రేషియో వంద శాతం సాధించాల్సి వుంటుందని, ఈ లక్ష్యాల సాధనలో సంబంధిత శాఖల అధికారులు ప్రాధాన్యత ఇండికేటర్స్‌పై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని సంబంధిత డేటాను ఆన్‌లైన్ నమోదుపై పూర్తిస్థాయిలో అవగాహన కల్గి వుండాలని జిల్లా కలెక్టర్, అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా గ్రామీణాబివృద్ధి సంస్థ పిడి సాంబశివా రెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.పెంచలయ్య, జిల్లా ప్రణాళికా అధికారి సాలెమ్‌రాజు, ఐసీడీఎస్ పిడి హేమ సుజన, గురుకుల పాఠశాలల డీసీఓహేమలత,గ్రామ,వార్డుసచివాలయాల కో ఆర్డినేటర్ హఫీజ్‌పాల్గొన్నారు.

నూతన బైక్ షోరూమ్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే



విశాలాంధ్ర - కావలి: చార్జింగ్ తో నడిచే ద్విచక్ర వాహనాల షోరూమ్ ను కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి గురువారం ప్రారంభించారు. స్థానిక ముదురుపాడు క్రాస్ రోడ్ వద్ద ఆర్కె ఈ బైక్ జోన్ ను అంగరంగ వైభవంగా ప్రారంభించారు. నూతన ద్విచక్ర వాహనాన్ని ఎమ్మెల్యే చేతుల మీదుగా విని యోగదారుడికి అందించారు. కావలిలో విద్యుత్ తో నడిచే షోరూం రావడం చాలా శుభ పరిణామమని ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి అన్నారు. తక్కువ ధరకే వాహనాలు అందుబాటులోకి రావడం విశేషం అన్నారు. ఈ కార్యక్రమంలో షోరూం యజమాని కృష్ణారెడ్డి, వైసీపీ నాయకులు, వినియోగదారులు పాల్గొన్నారు.

గిరిజనులకు మినరల్ వాటర్ వివరణ

విశాలాంధ్ర - కావలి : పట్టణంలోని వెంగళరావు నగర్ సంయుక్త నృత్య కళా నిలయం నాట్య గురువు గంగపట్నం లిఖిత సహాయంతో గురువారం పట్టణంలోని కావేరిగుంట సమీపంలో రోడ్డు మీద పట్టలతో ఇల్లు నిర్మించుకొని యాచించుకుంటూ దుర్భరంగా జీవనం సాగిస్తున్న గిరిజనులకు మినరల్ వాటర్ వితరణ చేశారు. ఈ సందర్భంగా సంయుక్త సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర మాట్లాడుతూ సంయుక్త నృత్య కళా నిలయం ద్వారా ప్రతి నెలా వచ్చే ఫీజులలో కొంత ఫీజులు సేవలకు వినియో గించాలనే ఉద్దేశంతో లిఖిత పేదలకు సేవలు అందిస్తున్నారని తెలిపారు. ప్రతినెలా నృత్య శిక్షణ ద్వారా వచ్చే ఫీజులలో కొంత భాగాన్ని కేటాయించి ఏదో ఒక సేవా కార్యక్రమాలు చేపట్టడం సంతోషంగా ఉందని తెలిపారు.

నేడు జె.వి.వి సర్వసభ్య సమావేశం

విశాలాంధ్ర - కావలి : పట్టణ జన విజ్ఞాన వేదిక సర్వసభ్య సమావేశం శుక్రవారం సాయంత్రం 5.00 గంటలకు కావలి పట్టణంలోని రవి నర్సింగ్ హోమ్ నందు నిర్వహిస్తున్నట్లు జన విజ్ఞాన వేదిక పట్టణ అధ్యక్షుడు తోట వెంకటేశ్వర్లు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. కార్యదర్శి నివేదిక, కోశాధికారి ఆర్థిక నివేదిక, కొత్త కమిటీ ఎన్నిక, తదితర అంశాలపై సమావేశం జరుగునని ఆయన తెలిపారు. కార్యవర్గ సభ్యులు, జె.వి.వి. సభ్యులు, తప్పక హాజరు కావలసినదిగా ఆయన కోరారు.

నూతన గృహప్రవేశ కార్యక్రమంలో మాలేపాటి

విశాలాంధ్ర - కావలి : పట్టణంలోని బృందావనం అపార్ట్మెంట్స్ నందు జరిగిన నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ప్రొఫెషనల్ వింగ్ అధ్యక్షులు జొన్నలగడ్డ సునీల్ గృహప్రవేశ కార్యక్రమంలో కావలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు పాల్గొని సునీల్ దంపతులను ఆశీర్వదించారు. స్వామి వారి ప్రసాదాలను, స్వీకరించి సరదాగా కాసేపు అక్కడి వారితో ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో పట్టణ తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు గుత్తికొండ కిషోర్ బాబు, 31వ వార్డు పార్టీ ఇంచార్జ్ మంచాల ప్రసాద్, కూరపాటి మాల్యాద్రి, గుప్త నారాయణ,సుందరయ్య,వర్థినేనివెంకటేశ్వర్లునాయుడు,రమేష్,పులివర్తి రాజా పాల్గొన్నారు.

మాదకద్రవ్యాల నివారణ అవకాశాన సదస్సు



విశాలాంధ్ర - కందుకూరు రూరల్ : ఉన్నతాధికారుల ఆదేశాలు ప్రకారం కందుకూరు స్పెషల్ ఎన్ఫో ర్స్మెంట్ బ్యూరో స్టేషన్ ఆధ్వర్యంలో మాదకద్రవ్యల నివారణ కందు కూరు పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర హైస్కూల్‌లో అవగాహనకార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలొ స్పెషల్ ఎన్ఫో ర్స్మెంట్ బ్యూరో అధికారులుతో పాటు స్థానిక కందుకూరు టౌన్ పోలీస్ స్టేషన్ వారు, ప్రభుత్వ వైద్య అధి కారి ఎం. డి. షాజుద్దీన్ , హెడ్ మాస్టర్ ఎమ్. నరసింహ మూర్తి , పాఠశాల విద్యార్థులు మరియు అధ్యా పక, అధ్యాపకేతర బృందం పాల్గొన్నారు.ఈ సందర్భంగా కందుకూరు స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో ఇన్స్పెక్టర్ డి.వెంక టేశ్వర్లు మాట్లాడుతూ అందరు గంజాయి తదితర మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, మాదకద్రవ్యాలు కలిగి ఉండడం, , సేవించడం, రవాణా చేయడం, చట్ట రీత్యా నేరము అని, ముఖ్యంగా యువత అప్రమత్తంగా ఉండి మాదకద్రవ్యలకు దూరంగా వుంటూ తమ భవిష్యత్‌ను కాపాడుకోవాలన్నారు.

స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ ఇన్స్పెక్టర్ డి. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ : విద్యార్థుల ప్రవర్తన లొ ఎటువంటి మార్పులు అయిన మాదకద్రవ్యాలు సంబంధం అని అనుమానం కలిగినట్టయితే వెంటనే కౌన్సిలింగ్ మొదలగు చర్యలు తీసుకొ నుటకు తమకు సమాచారం ఇవ్వాలని సూచించారు. అదేవిదంగా స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో పరిధిలోకి వొచ్చే నేరములను గురించి తమకు సమాచారం ఇవ్వాలని, 14500 టోల్ ఫ్రీ నెంబర్ కి కూడా తమ పిర్యాదు లను ఇవ్వొచ్చు అని తెలిపారు. ఈ కార్యక్రమం లొ స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో కాన్స్టేబులల్స్ ఎస్. కె. పోలీస్ బాషా ,డి.ఎం.సి. రంగన్న తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

విశాలాంధ్ర - కలిగిరి : కలిగిరి మండలంలోని నాగిరెడ్డిపాళెం గ్రామ సమీపంలో ఎన్ హెచ్67 రోడ్డు పై స్పీడ్‌గా వెళుతూ రెండు చక్రాలు ఊడి రోడ్డు పై పడి ఫల్టీ కొట్టి కారు ప్రమాదం జరిగింది.ఈ ప్రమాదంలో చిన్న మాలకొండయ్య అనే అతను అక్కడికక్కడే మృతి చెందాడు. కారులో ఉన్న మరో ముగ్గురు స్వల్ప గాయాలతో బయట పడ్డారు. వీరు హైదరాబాద్ నుడి స్వగ్రామం చౌటపల్లికి వస్తుండగా ఈ దుర్ఘటన జరిగింది.కేసు నమోదుచేసి విచారణ చేపట్టామని ఎస్. ఐ సూర్యప్రకాష్ రెడ్డి తెలిపారు.

విక్రమ సింహపురి విశ్వవిద్యాలయాన్ని న్యాక్ బృందం పర్యటన



విశాలాంధ్ర బ్యూరో - నెల్లూరు: శ్రీ పొట్టి శ్రీరాములునెల్లూరుజిల్లావెంకటాచలం మండలంవిక్రమసింహపురి విశ్వవిద్యాలయానికి నేషనల్ అసెస్‌మెంట్ అండ్ అక్రిడిటేషన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (న్యాక్) బృందం వర్సిటీ పరిశీలనకు వచ్చారు. నేటి నుండి మూడు రోజుల పాటు సాగే పర్యటనలో యూనివర్సిటీ ఆఫ్ మైసూరు వైస్-ఛాన్సలర్ ఆచార్య హేమంత కుమార్ బృందానికి ఛైర్మన్ గా వ్యవహరిస్తుండగా, బుందేల్ ఖండ్ యూనివర్సిటీ డీన్ ఆచార్యదేవేష్ నిగం, అస్సాం యూనివర్సిటీ ప్రొఫెసర్ ఆచార్య అనింద్య శ్యామ్ చౌదరి, యూనివర్శిటీ ఆఫ్ మద్రాస్ చెపాక్ క్యాంపస్ రిజిస్ట్రార్ ఆచార్య సన్నియాసి ఏలుమలై, గ్లోబల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్ మెంట్ డైరెక్టర్ ఆచార్య పరాగ్ శరఫ్ సభ్యులుగా ఉన్నారు. వీరిని విక్రమ సింహపురి యూనివర్శిటీ వైస్-ఛాన్సలర్ ఆచార్య సుందరవల్లి సాదరంగా ఆహ్వానించి తమ ఛాంబర్ లో వర్శిటీ ప్రగతి పై పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ఇచ్చారు. వర్శిటీలో మార్పులు, అవగా హన ఒప్పందాలు, నూతన కోర్సులు, సంస్కరణలు, విద్యార్థులకు అందించే సేవలు, వనరుల సమీకరణ, పూర్వ విద్యార్థుల సం ఘాలు, భవిష్యత్ ప్రణాళికల గురించి తెలిపారు. అనంతరం న్యాక్ బృందం వర్శిటీ కళాశాలలోని వివిధ విభాగాల పనితీరుని పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా తెలుసుకుని ప్రత్యక్షంగా ప్రతి విభాగాన్ని పరిశీ లించారు. వర్శిటీలోని పరిపాలన విభాగం, పరీక్షల విభాగం, గ్రంథాలయం తదితర వసతులను న్యాక్ బృం ద సభ్యులు క్షుణ్ణంగా పరిశీలించి అధ్యయనం చేశారు. విశ్వవిద్యాలయానికి న్యాక్ లో మంచి గ్రేడ్ సమకూరితే ఎన్నో లాభాలు చేకూరనున్నాయి.విశ్వవిద్యాలయానికి పరిశోధన, బోధన అభివృద్ధి నిధుల కేటాయింపు పెరుగుతుంది. జాతీయ నూతన విద్యావిధానం అమల్లోకి వచ్చిన తరుణంలో న్యాక్ గ్రేడ్ వల్ల స్వయం ప్రతిపాదిక కోర్సుల నిర్మాణానికి ఉపయోగకరంగా మారుతుంది. దూరవిద్యా కేంద్రం కోర్సుల నిర్మాణం స్వతహాగా చేసుకొనేందుకు అవకాశం లభిస్తుంది. విశ్వవిద్యాలయంలో స్వయం ప్రతిపాదిక కోర్సుల నిర్మాణానికి ఉపయోగకరంగా ఉంటుంది.మూడు రోజుల పాటు కాకుటూరులోని వర్శిటీ ప్రధాన క్యాంపస్ తో పాటు కావలిలోని వర్శిటీ కళాశాలను కూడా న్యాక్ బృందం పరిశీలించి అధ్యయనం చేసి గ్రేడ్ ని కేటాయిస్తారు. న్యాక్ లో మంచి గ్రేడ్ ను సాధించే దిశగా వర్శిటీని అభివృద్ధి మార్గంలో నడిపి అడుగులు వేస్తున్నామని వైస్-ఛాన్సలర్ ఆచార్య జి.ఎం.సుందరవల్లి తెలిపారు. వర్శిటీ రిజిస్ట్రార్ ఆచార్య పి.రామచంద్రారెడ్డి న్యాక్ బృందం పర్యటనను వర్శిటీ సిబ్బందితో కలిసి ఎప్పటికప్పుడు సమన్వయం చేస్తున్నారు.

ఏ కష్టం వచ్చినా ప్రజలను ఆదుకునేది టిడిపినే: మాజీ ఎమ్మెల్యే బొల్లినేని



విశాలాంధ్ర - జలదంకి: ప్రజలకు ఏకష్టం వచ్చినా అండగా నిలిచి,ఆదుకునేది తెలుగుదేశం పార్టీయేనని, అధికారం ఉన్న లేకున్నా తెలుగుదేశం పార్టీ ప్రజల శ్రేయస్సు కోరుతుందని ఉదయగిరి మాజీ శాసన సభ్యులు రామారావు స్పష్టం చేశారు. రామవరప్పాడు గ్రామానికి చెందిన జలదంకి నరసింహారావు ఇటీవల విద్యుత్ షాక్కు గురై మృతి చెందారు. ఈ క్రమంలో టిడిపి నాయకులు మాజీ ఎమ్మెల్యే వెంకట రామారావు ఆ కుటుంబానికి ఆ కష్టకాలంలో తన వంతు సాయంగా కొంత నగదును అందజేశారు. నరసింహారావు టిడిపి సభ్యత్వం కలిగి ఉండడంతో తెలుగుదేశం పార్టీ తరపున ఇన్సూరెన్స్ రెండు లక్షల రూపాయలను మంజూరు అయ్యింది .గురువారం జలదంకి పార్టీ కార్యాలయంలో పార్టీ నాయకుల సమక్షంలో జలదంకి కళ్యాణికి 2 లక్షల రూపాయల నగదుకు సంబంధించిన పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా బొల్లినేని వెంకట రామారావు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్న లేకున్నా సామాన్య ప్రజలకు కష్టాలలో అండగా ఉంటుందన్నారు. తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో ఉదయగిరి నియోజకవర్గంలో 12 కోట్ల 50 లక్షల రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ ను వివిధ కారణాలతో తీవ్ర ఇబ్బందులు పాలైన కుటుంబాలకు అందజేశామన్నారు. కనీసం విద్యుత్తు షాకుకు గురై మనిషి చనిపో యినా కూడా ప్రస్తుత వైసీపీ ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. ప్రస్తుత వైసిపి పాలన దోచుకోవడం దాచుకోవడానికి పరిమితమైందన్నారు. ఉదయగిరి నియోజకవర్గ ఇన్చార్జిగా ఉన్న ఓ నాయకుడు తాసి ల్దార్ లు అంతా తన వెంట తిరగాలంటూ మాట్లాడుతున్నారని ఆయన అన్నారు. అధికారులపై కూడా వైసీపీ ఇష్టారాజ్యంగా నాయకులు వ్యవహరిస్తున్నారని ఇందుకు నిదర్శనం ఆ వైసిపి నేత తీరే అన్నారు. వైసిపి రాక్షస పాలనకు ప్రజలంతా విసిగి వేసారి పోయి ఉన్నారని మరో ఆరు నెలల్లో జరిగే ఎన్నికల్లో వైసీపీకి తగిన గుణపాఠం ప్రజలే చెప్తారన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పులిగుంట మధుమోహన్ రెడ్డి, పూనూరు భాస్కర్ రెడ్డి, పచ్చ పెంచలనాయుడు, మునగ తిరుమల రెడ్డి, రామవరప్పాడు సర్పంచ్ ఉన్నం రవి, పలువురు నేతలు పాల్గొన్నారు.

ప్రకాశంలో పిసిబి ప్రయోగశాల స్థాపనకు హామీ : రామయ్య

విశాలాంధ్ర - కందుకూరు రూరల్ : ప్రకాశం ఇంజనీరింగ్ కళాశాలలో ఎలక్ట్రికల్ మరియు ఎలక్ట్రానిక్స్ విద్యార్థులకు ప్రింటెడ్ సర్క్యూట్ బోర్డ్ డిజైన్ మూడు రోజుల వర్క్ షాప్ ను నిర్వహిస్తున్నట్లు కాలేజీ కరస్పాండెంట్ డాక్టర్ కంచర్ల రామయ్య తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థుల బహుళార్థసాధనకు తమ కళాశాలలో పిసిబి డిజైన్ లాబ్ ను కూడా స్థాపిస్తునట్లు ఆయన ప్రకటించారు.కళాశాల టెక్నికల్ డైరెక్టర్ డాక్టర్ కంచర్ల విజయ శ్రీనివాస్ విద్యార్థులతో పి.సి.బి డిజైనర్లకు ఆనంద ఎలక్ట్రానిక్స్ అండ్ ఇండస్ట్రీస్ లిమిటెడ్, ఏ.ఎస్.ఆర్ సర్క్యూట్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, గర్గ్ ఎలక్ట్రానిక్స్ లాంటి టాప్ టెన్ కంపెనీస్ లో పట్టుదలతో శ్రమించి ప్రయోగాత్మక జ్ఞానంతో ఉద్యోగాన్ని పొంది, తల్లిదండ్రుల కలను నెరవేరుస్తారని ఆశాభావం వ్యక్తపరిచారు. వర్క్ షాప్ నిర్వహిస్తున్న విశిష్ట ఇన్నోవేటర్స్ ప్రైవేట్ లిమిటెడ్,మేనేజింగ్ డైరెక్టర్ ఎస్. సాయి సాందీప్ ఈ వర్క్ షాప్‌లో ప్రకాశం కాలేజ్ డిప్లొమా మరియు బీటెక్ విద్యార్థులకు సర్క్యూట్లలో ఉపయోగించే భాగాల మధ్య తక్కువ ఇంటర్ కనెక్షన్ వైర్లతో ప్రింటెడ్ సర్క్యూట్ బోర్డ్ ల డిజైన్ ను ఫ్రీ పిసిబి సాఫ్ట్వేర్ల ద్వారా నేర్పుతామన్నారు. ఈ కార్యక్రమంలో విశిష్ట సంస్థ టెక్నికల్ డైరెక్టర్ శాస్త్రి, కాలేజ్ అకడమిక్ ఇన్చార్జ్ మీరవలి, ఈసీఈ ప్రొఫెసర్ వీకే రావు, అసోసియేట్ ప్రొఫెసర్లు కె. శ్రీకాంత్, అల్లా బగాష్, శ్రీదేవి మరియు మీరా షరీఫ్ లు పాల్గొన్నారు.

దస్తావేజుల లేఖరుల సమ్మె

విశాలాంధ్ర - ముత్తుకూరు : దస్తావేజుల రైటర్ల ఉనికిని కలరాసి కార్డు ప్రైమ్ 2.0 సంస్కరణ వెంటనే రద్దు చేయాలంటూ దస్తావే జుల లేఖరుల రాష్ట్ర సంఘం పిలుపు మేరకు ముత్తుకూరు సబ్ రిజిస్టర్ కార్యాల యం ఎదుట రెండు రోజులపాటు పెన్డౌన్ కార్యక్ర మాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్యుమెంట్ రైటర్లు మాట్లాడుతూ దస్తావేజు రైటర్లు రిజిస్ట్రేషన్ వ్యవస్థ ఏర్పడినప్పటి నుండి ఉన్నారన్నారు. చదువుకుని ప్రభుత్వం నుండి ఎలాంటి సహ కారం అందక స్వశక్తితో జీవనం సాగిస్తున్న వారి కడుపులు కొట్టేట టువంటి సంస్కరణలను రాష్ట్ర ప్రభుత్వం తీసుకురావడం విచాంకరమన్నారు. నూతన సంస్కరణల వల్ల డాక్యుమెంట్ రైటర్ల పరిస్థితి ప్రశ్నార్థకంగా మారింది అన్నారు. ఇప్పటివరకు అనేక ప్రభుత్వాలు మారిన డాక్యుమెంట్ రైటర్లకు వ్యతిరేకంగా ఏ ప్రభుత్వం విధానాలను తీసుకొని రాలేదని, అయితే రిజిస్ట్రేషన్ పద్ధతుల్లో అనేక మార్పులను కూడా చేశాయన్నారు. ఆస్తులు అమ్ముకున్న, కొనుగోలు చేసిన వారు వారికి ఇబ్బంది లేకుండా, ప్రభుత్వ ఆదేశాలకు ఎలాంటి ఆటంకం కలగకుండా తాము డాక్యుమెంట్లను రాసి వారు ఇచ్చినది తీసుకుని తమ కుటుంబాలను పోషించుకుంటు న్నామ న్నారు. అలాంటి తమపై సంస్కరణల పేరుతో తమ జీవన విధానానికి భంగం కలిగించవద్దని వారు డిమాండ్ చేశారు. రెండు రోజులు పెన్డౌన్ కార్యక్రమం వల్ల రిజిస్ట్రేషన్ ప్రక్రియ కొంతమేర నిలిచిపోయినట్లు వారు తెలిపారు.

బాల్యవివాహాలు చేయటం నేరమం



విశాలాంధ్రబ్యూరో - నెల్లూరు: బాల్యవివాహాలు చేయటం నేరమని చట్ట ప్రకారం శిక్షార్హులు అవుతారని జిల్లా కలెక్టర్ ఎం. హరినారాయణన్ అన్నారు. బాల్య వివాహాల నిషేధ చట్టం పై రూపొం దించిన వాల్ పోస్టర్‌లను జిల్లా కలెక్టర్ హరినారాయణన్,డియంహెచ్ఓ పెంచలయ్య, పి డిఐసి డిఎస్ హేన సుజన్, డిసిపివో సురేష్‌లతో కలిసి కలెక్టర్ ఛాంబర్‌లో గురువారం ఆవిష్క రించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బాల్యవివాహాలు ఆడపిల్లల జీవితాలపై దారుణ ప్రభావం చూపిస్తాయని, అమ్మాయికి 18 ఏళ్లు, అబ్బాయికి 21 యేళ్లు నిండిన తరువాతే వివాహం చేయాలన్నారు. బాల్య వివాహాలు చేసిన ప్రోత్సహించిన జైలు శిక్ష, జరిమానా విధిస్తారన్నారు. బాల్య వివాహాలు జరుగుతున్నట్లు తెలిసినట్లయితే బాలల సంరక్షణ యూనిట్ 9440814522 నంబర్‌కు ఫోన్ చేసి తెలపాలని కోరారు.

అంగరంగ వైభవంగా శ్రీనాథుని పౌర్ణమి గరుడ సేవ



విశాలాంధ్ర - బిట్రగుంట: బోగోలు మండలం కొండ బిట్రగుంట లో వెలసివున్న శ్రీ బిలకూట క్షేత్ర ప్రసన్న వెంకటేశ్వర స్వామి పౌర్ణమి గరుడసేవ మహోత్సవం బుధవారంఅంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది ప్రతి నెల తిరుమల తిరుపతి దేవస్థానంలో మాదిరిగా పౌర్ణమ తిథి నాడు నిర్వహించే పౌర్ణమి గరుడసేవ మహోత్సవాన్ని బిట్రగుంట లోని విలకూటక్షేత్రంలో నిర్వహించడం పట్ల భక్తులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ శ్రీరామ్ మాల్యాద్రి ముఖ్య కార్యనిర్వహణాధికారి అరవ రాధాకృష్ణ స్వీయ పర్యవేక్షణలో స్వామి వారి గరుడసేవ ఆద్యంతం ఆధ్యాత్మికతను సంతరించుకుని భక్తుల గోవింద నామస్మరణలతో ఆలయ ప్రాంగణం మారుమోగింది స్వామివారికి అత్యంత ప్రీతిపాత్రమైన గరుడ వాహనంపై ఆలయ ప్రాంగణంలో ఊరేగిన స్వామివారిని దర్శించుకుని భక్తులు తన్మయం చెందారు కార్యక్రమంలో కావలి శాసనసభ్యుడు రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి మాజీశాసనసభ్యులుమాగుంటపార్వతమ్మ పాలకమండలిసభ్యులు భక్తులకు అర్చకస్వాములుతీర్థప్రసాదాలు తీర్థ ప్రసాదాలు అందజేశారు

తెలుగుయువత ఆధ్వర్యంలో గొట్టిపాటి హరికృష్ణ జన్మదినోత్సవ వేడుకలు



విశాలాంధ్ర - కందుకూరు రూరల్ : కందుకూరు తెలుగుదేశం పార్టీ విరాభిమాని, యువగళం సారథి నారాలోకేష్‌బాబుకి అత్యంత సన్నిహితులు తెలుగుయువత రాష్ట్ర అధికార ప్రతినిధి గొట్టిపాటి హరికృష్ణ పుట్టినరోజు సందర్భంగా కందుకూరు పట్టణంలో కేక్ కట్ చేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసిన నెల్లూరు పార్లమెంటు తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి గోచిపాతల మోషే, బి.సి సెల్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి చిలకపాటి మధుబాబు, నెల్లూరుపార్లమెంటు తెలుగుయువత ఉపాధ్య క్షులు పోకూరి రాంబాబు, నెల్లూరు పార్లమెంటు ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు అక్కిలగుంట ప్రకాశం, కందుకూరు నియోజకవర్గం తెలుగుయువత ప్రధానకార్యదర్శి కామినేని అశోక్, ఉపాధ్యక్షులు జడ రవీంద్రబాబు, కందుకూరు నియోజకవర్గం ఎస్సీ సెల్ కార్యదర్శి దువ్వూ రిరమేష్ చంద్ర ,కందుకూరు నియోజకవర్గం మీడియా ప్రతినిధి దివి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

కొల్ల రాధాకృష్ణ కుమారునివాహానికి హాజరైన కాకర్ల

విశాలాంధ్ర - జలదంకి: గట్టుపల్లి పంచాయతీ టిడిపి నాయకులు కొల్ల రాధాకృష్ణ తనయుని వివా హానికి కాకర్ల ట్రస్ట్ అధినేత కాకర్ల సురేష్ బాబు, పలువురు నేతలు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. బుధవారం రాత్రి కావలిలోని ఆర్ ఎస్ ఆర్ ఫంక్షన్ హాల్ లో వివాహం జరిగింది. ఈ కార్యక్రమానికి జలదంకి మండల నేతలతో పాటు నియోజక వర్గం లోని పలు మండలాల నేతలు హాజరయ్యారు.

విశ్వం పాఠశాలలో ఘనంగా రాఖీ పండుగ

విశాలాంధ్ర - కలువాయి : అన్నాచెల్లెల బంధానికి ప్రతిక రాఖీ పండుగని కరస్పండెంట్ ప్రసాద్ తెలి పారు. గురువారం రాఖీ పండుగను పురస్క రించు కొని పాఠశాలలోని విద్యార్థిని, విద్యార్థులు రాఖీలు కట్టుకున్నారు.ఈ పండుగను పురస్కరించుకుని అన్న చెల్లెలు రాఖీలు కట్టుకోవడం ఎంతో ఆనందంగా ఉం దన్నారు. భారత దేశం సర్వ కుల మతాలకు నిదర్శ నమని అటువంటి దేశంలో రాఖీ పండుగ అన్న చెల్లెల బంధాన్ని గుర్తుచేస్తుం దన్నారు. తోడ బుట్టిన అన్నాచెల్లెళ్ళు, అక్కాతమ్ముళ్ల నడుమ అనురాగ బంధా నికి ప్రతీకగా నిలిచే రక్షా బంధన్(రాఖీ పౌర్ణమి) పండుగను ఘనంగా జరుపుకు న్నారు.కుటుంబ బంధాలు, రక్త సంబంధాల్లోని ఔన్నత్యాన్ని, మానవ సంబం ధాల్లోని పర మార్థాన్ని రాఖీ పండుగ తెలియజేస్తుంద న్నారు .కుటుంబ బంధాలు, రక్త సంబం ధాల్లోని ఔన్నత్యాన్ని, మానవ సంబంధాల్లోని పరమార్థాన్ని రాఖీ పండుగ తెలియజేస్తుందన్నారు. భారతీయ సంస్కృతికి, జీవన తాత్వికతకు రాఖీ పండుగ వేదికగా నిలుస్తుందని పేర్కొన్నారు. రాఖీని రక్షా బంధంగా భావించే ప్రత్యేక సంస్కృతి మనదని తెలిపారు. అన్నాదమ్ముళ్లకు రాఖీలు కట్టడం ద్వారా తమకు రక్షణగా నిలువాలని అక్కాచెల్లెళ్లు ఆకాంక్షిస్తారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో హెచ్ఎం లక్ష్మ య్య, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.